ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74603
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
ఆరు నెలలకు	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంగుళాల వరకు కాలం అంగుళం	1	4.00
కంట్రాక్టు 100 అంగుళాలు 12 నెలలకు	"	3.00
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు	"	6.00
కంపెనీ అర్యుడవ్యాపారాలు	"	4.00

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
'ఆంధ్రభూమి'
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

111299

నంపుటి 6 : సంచిక 41 ★ సికిందరాబాద్ 12-11-1965 శుక్రవారం ★ 4 పేజీలు: 7 పైసలు

పి. ఎల్. 480 క్రింద దీర్ఘకాలిక ఒప్పందం కుదిరే అవకాశాలు

అమెరికా నుండి రాగానే పాటిల్ ప్రకటన

బొంబాయి నవంబర్ 11 (పి.టి.ఐ)

పి. ఎల్ 480 పథకం క్రింద ఆహార ధాన్యాల సరఫరాకు అమెరికా ఇండియాల మధ్య దీర్ఘకాలిక ఒప్పందం కుదిరే అవకాశాలున్నాయని రైల్వేల మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ నేడిక్కడ ప్రకటించారు.

అమెరికా బ్రిటన్ లాటిన్ అమెరికా దేశాలలో పర్యటించి ఇక్కడికి తిరిగి రాగానే శాంతాక్రూజ్ విమానాశ్రయం వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతు శ్రీ పాటిల్ పై విధంగా అన్నారు.

మహారాష్ట్ర హోమ్ మంత్రి శ్రీ డి.ఎస్. దేశాయి బొంబాయి మేయరు శ్రీ ఎం. మాధవన్ శ్రీ పి.సి.సి అధ్యక్షుడు శ్రీ బి.కె. భీమ్‌జీ ఇంకా చాలా మంది ఆయన అభిమానులు విమానాశ్రయానికి వచ్చి ఆయనకు స్వాగతం చెప్పారు.

ప్రస్తుతం దేశానికి ఎక్కువమంది సైనికులు అవసరం కనుక కుటుంబ నియంత్రణ విధానానికి వ్యతిరేకులు కాకూడదని శ్రీయుతులు యశ్‌పాల్ సింగ్, స్వామి పరమేశ్వరానంద్ ప్రశ్నించగా దాకర్ నయ్యర్ వచేశానికైన మళిషీతులైన పైనికులు కావాలేశాని ఆర్థికంతో కృషించేశారు వాదన్నారు.

అమెరికా నుండి రాగానే పాటిల్ ప్రకటన

అనుకుంటున్నాను. అని శ్రీ పాటిల్ అన్నారు.

అయితే ఎంతకాలానికి ఒప్పందం కుదుర్చుకోవాలన్నది చర్చించవలసిన విషయం అని ఆయన అన్నారు. ఇప్పుడు అమెరికా పదేళ్లకాలానికి ఆహారధాన్యాలు సరఫరాచేస్తున్నది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిపే విషయంపై పర్యటనలో చర్చలసందర్భంలో ఊరక మాటాడానంటూ లండన్‌లో మీరు చేసిన ప్రకటనను వివరించమని కోరగా ప్లెబిసైట్ జరుపడమంటే వివాదకరమేశాబట్టి ఈ విషయంలో ఎవరూ అంతిగా పట్టించుకోవడం లేదని శ్రీ పాటిల్ అన్నారు.

విదేశాలలో అధికేతలతో తాను సరదాగా ప్రత్యేకరాయబారిగా జరిపిన చర్చలు చాలా సంతృప్తికరంగా సాగాయని అన్నారు. చెప్పారు.

తాను జరిపిన చర్చల గురించి ఎప్పటికప్పుడు ప్రధానికి తెలియజేస్తూనే ఉన్నాను. ఢిల్లీకి వెళ్లిన తరువాత సమగ్ర నివేదిక సమర్పిస్తున్నాను-అని ఆయన చెప్పారు భారత-పాక్ మధ్య విషయంలో ఇండియా వాదనకు విశేషమైన అవగాహన కల్పించినదని ఆయన తెలిపారు.

లాటిన్ అమెరికా దేశాలలో ఇండియా ప్రతినిధులసంఖ్యను పెంచించవలసిన అవసరముందని పాటిల్ అన్నారు. ఆనేక దేశాలు ఇండియాతో వాణిజ్య సంబంధాలు దృఢతరం చేసుకోగోరుతున్నాయని ఆయన అన్నారు. ఈ దేశాలతో మన సంబంధాలు మెరుగుపరచుకోవలసిన అవసరముందని ఆయన అన్నారు.

న్యూయార్కునగరంలో పది గంటల పాటు అంధకారం

న్యూయార్క్, నవంబర్ 10 (ఎ.పి)

పది గంటల పాటు న్యూయార్కు నగరం అంధకారంలో కొట్టుమిట్టాడిన తరువాత ఈ వేళ మధ్యాహ్నం 3-30 గంటలకు (న్యూయార్క్ టైమ్) తిరిగి విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభమైంది.

యుద్ధ కాలంలోనూ భయంకర ప్రమాదమేదో జరుగుతుందేమోనని మామూలు సమయాలలో అపూర్వమైన ఒక అత్యవసర పరిస్థితిని ఈవునక్కపసారం అంతం చేసింది.

భూపేష్ గుప్తకు చెవి ఆపరేషన్

మాస్కో, నవంబర్ 11 (పి.టి.ఐ)

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి భూపేష్ గుప్తకు నేడు ఇక్కడ ఒక అమెరికన్ డాక్టరు ఒక రష్యన్ డాక్టరు కలిసి చెవి ఆపరేషన్ చేశారు.

ఆపరేషన్ విజయవంతమైనదని చెప్పారు.

ఆ డాక్టర్ల పేర్లు: డాక్టర్ పాములెయిల్ రోసెన్ (అమెరికా) డాక్టర్ ప్రోత్రిజెన్స్కి (రష్యా) అమెరికన్ డాక్టర్ పోవియెట్ వైద్యశాస్త్ర పరిషత్ అధిగిరా ఇక్కడికి వచ్చారు.

శాస్త్రరంగంలో రష్యా అమెరికాల సహకారానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

'ముందుగానే అధికార్ల తొలగింపు అన్యాయం'

బనారస్ విశ్వవిద్యాలయ బిల్లుపై రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

బనారస్ హిందూ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లుఅమలులోకి రాకపూర్వమే యూనివర్శిటీ వైస్ ఛాన్సలరూ రిజిస్ట్రారూ పదవులను విరమించాలనే అంశాన్ని ఆ బిల్లు నుండి తీసివేయాలని రాజ్యసభలో నేడు అధికార ప్రతిపక్షాల సభ్యులు కోరారు.

తాను కూడా ఆ అంశాన్ని వ్యతిరేకిస్తున్నానని గతవారం ఈ బిల్లును ప్రవేశపెడుతూ విద్యామంత్రి శ్రీ చాగా చెప్పారు అయితే జాయంట్ సెలెక్ట్ కమిటీ దానిని ఆమోదించినదని ఆయన అన్నారు.

ఇలాంటి ప్రజాస్వామిక సిద్ధాంతాలకూ అక్కడ విరుద్ధమైనదని నేటి చర్చలో అధికార ప్రతిపక్షాల సభ్యులు విమర్శించారు.

శ్రీమతి విజయలక్ష్మి ఆమ్‌స్టర్‌డామ్ చేరిక

లండన్, నవంబర్ 11 (రాయిటర్)

భారత ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి ప్రత్యేక రాయబారి శ్రీమతి విజయలక్ష్మిపండిత్ డచ్ ప్రభుత్వ నాయకులతో మూడురోజులపాటు చర్చలు జరిపే నిమిత్తం, నిన్నటిరోజున ఇక్కడ నుండి విమానంలో బయలుదేరి ఆమ్‌స్టర్‌డామ్ చేశారు

ఉభయ దేశాలకు పరస్పర అవసరమైన విషయాలపై తాను చర్చలు జరపదలచినట్టు ఆమె పత్రికా విలేకరులకు చెప్పారు. ఆమె అటుతరువాత ఈ అభిప్రాయంతోనే పశ్చిమ జర్మనీలో కూడా పర్యటిస్తారు. ఈ చర్చలు, ఇండియా సహాయానికి సంబంధించినవి కావని ఆమె చెప్పారు.

కేవలం సౌహార్ద పనులమీదనే ఆమె ఇక్కడ రోజు గడిపారు

ఇండియా-పాకిస్తాన్ పోరాట పరిణామాలలో ఇండియా ప్రభుత్వదృక్పథాన్ని డచ్ ప్రభుత్వ నాయకులకు వివరించడానికి బయలుదేరిన శ్రీమతి విజయలక్ష్మి పండిత్ నిన్న రాత్రి విమానంలో ఆమ్‌స్టర్‌డామ్ చేరారు.

ఆమెహాలెండ్‌లో మూడు రోజుల పాటుపర్యటిస్తారు.

విదేశ వ్యవహారాలమంత్రి జోసెఫ్ లన్స్, అర్థమంత్రి డాక్టర్ ఆనెపాండెలింగ్ ప్రభృతులతో శ్రీమతి విజయలక్ష్మి పండిత్ నేడు సమావేశమైనారు.

శుక్రవారం ఉదయం రాణి జూలియానాతో సమావేశమైన తరువాత, విజయలక్ష్మి పండిత్ ప్రధాని విఠి ఎం. మారిజ్నాతో చర్చలు జరుపుతారు.

శ్రీమతి విజయలక్ష్మిపండిత్ స్వదేశానికి తిరిగి బయలుదేరడానికి పూర్వం అదివారం నాడు జర్నలిస్టులతో మాట్లాడారు. ఇంతకు పూర్వం ఆమె ఇటువంటి దౌత్య కార్యక్రమాలు పశ్చిమ దేశాలతో ఇండియాకు గల మహాద్భాగ్యపు సంబంధాలను పునరుద్ధరించడమే ఈ పర్యటనల ఉద్దేశమని" శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఇక్కడికి సరిగా వచ్చారు.

"ఇతరులతో గల మైత్రిని కలుపుకోవడానికి వారిని తరచుగా కలుసుకోవడం అవసరం ఇండోపాకిస్తాన్ పోరాటాన్ని గురించి మాట్లాడుతూ ఈ విషయం భారతదేశానికి ఉద్దేశంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రపంచానికి తెలియజేయడం జరిగిందని నేటి వరకు పరిస్థితి విషమించి చెప్పడానికి మేము సంసిద్ధంగా ఉన్నామని" ఆమె అన్నారు.

20 రూపాయలనోట్ల జారీకి నిర్ణయం

న్యూఢిల్లీ నవంబర్ 11 (యు.ఎన్.ఐ)

కొత్తనోట్ల ముద్రణావసరం ఇప్పుడు 75 శాతం వరకు పెరిగినదని తెలుస్తున్నది.

1962-63 రిజర్వ్ బ్యాంక్ 31,180 లక్షల నోట్లను ముద్రించగా ఇప్పుడు 56 000 లక్షల నోట్లను ముద్రించే అవసరం ఏర్పడినది.

ఈ అవసరాన్ని తీర్చడానికిగాను సెక్యూరిటీ పేపర్ మిల్లులో మరో యంత్రాన్ని పెట్టి దాని ఉత్పాదకశక్తిని 700 టన్నులు మేరపెంచించడానికి ప్రభుత్వం సంకల్పించినది. అయినా అవసరం తీరదుగనుక మరో పేపర్ మిల్లును ఏర్పాటు చేయాలని కూడా యోచిస్తున్నది.

కాగితపు అవసరాన్ని తగ్గించడానికి కొత్త రూపాయినోట్ల సైజు తగ్గించాలని 20 రూపాయలనోట్లు కూడా జారీ చేయాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించినది.

మద్రాస్ అసెంబ్లీనుండి ప్రతిపక్షాల వాకౌట్

మద్రాస్, నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

భూమిశిస్తు నిటి తీరువాలపై 26 శాతం సర్‌చార్జి విధించడానికి ఉద్దేశించిన బిల్లును ఆమోదించటంపట్ల నిరసనగా ద్రవిడ మున్నేట్ర కజగం, స్వతంత్ర, కమ్యూనిస్టుపార్టీల సభ్యులు నేడు మద్రాస్ అసెంబ్లీనుండి వాకౌట్ చేశారు.

ఏక పక్షంగా రొడీషియా స్వాతంత్ర్య ప్రకటన

శాలిస్బరీ, నవంబర్ 11

రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్ నేడుఏకపక్షంగా తమ దేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించారు.

రేడియోలో ప్రసంగిస్తూ ఆయన ఈ ప్రకటన చేశారు.

అక్రమంగా స్వాతంత్ర్యం ప్రకటించుకోవడాన్ని తిరుగుబాటు చర్యగా పరిగణించగలమని తిరుగుబాటు ప్రకటించిన రొడీషియాపై శిక్షమైన ఆర్థిక ఆంక్షలు విధించగలమని బ్రిటన్ ప్రకటించినది.

స్మిత్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేస్తూ గవర్నర్ చర్య

స్మిత్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన మరు క్షణంలోనే ఇయాన్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసినటు గవర్నర్ హంఫ్రీ ప్రకటించారు.

భూతలింగం ప్రకటనపై రాజ్యసభలో ప్రశ్నల పరంపరం

న్యూఢిల్లీ, నవంబర్ 11 (పి.టి.ఐ.)

అమెరికాలో ప్రైవేట్ విదేశ పెట్టుబడు దారులతో జరిపిన చర్చలలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం వెలిబుచ్చిన అభిప్రాయాలపై లోక్ సభలో నేడు సభ్యులు అనేక ప్రశ్నలడిగారు.

శ్రీ హిరేన్ ముఖర్జీ, శ్రీ ఇంద్రజిత్ గుప్త తదితరులు తమ ప్రశ్నలలో శ్రీ భూతలింగం ప్రకటనగురించి ఒక అమెరికన్ పత్రికలో అచ్చయినవార్తను పేర్కొన్నారు. క్రమేణా ప్రభుత్వ స్థాయిలో సాగే సహాయ కార్యక్రమాలను ప్రైవేట్ విదేశ పెట్టుబడిదారులు చేపట్టాలని మా ఆశ అని ఆయన అన్నట్టు ఆ పత్రిక వ్రాసినది.

ఈ ప్రకటన ప్రభుత్వ విధానానికి విరుద్ధంకాదా. అదే నిజమైతే ఆ అధికారి తన అధికార పరిధులను అధిగమించి తాను అనకూడని మాటలు అన్నట్టాకాదా అని వారు ప్రశ్నించారు.

శ్రీ భగవత్ సహాయమిస్తూ అని ఆయన వ్యక్తిగత అభిప్రాయాలేమోనని ప్రభుత్వ విధానం అదికాదని అన్నారు.

చివరకు శ్రీ ఎస్ జి రంగా కూడా ఒకానొక ప్రభుత్వాధికారి ఒక అంతర్జాతీయ సమావేశంలో తన వ్యక్తిగత అభిప్రాయాలు ప్రకటించడానికి విలున్నదా అని ప్రశ్నించారు.

ఈ వ్యవహారమేదో చూడాలని స్పీకర్ మంత్రిని ఆదేశించారు.

ప్రైవేట్ విదేశ పెట్టుబడులు పెరిగే మాదవలేమైన కనపడుతున్నాయా అని శ్రీ పి.ఆర్ చక్రవర్తి ప్రశ్నించగా ప్రభుత్వానికి అటువంటి మాదవలేమీ లేవని మంత్రి చెప్పారు.

అయితే కొన్ని రంగాలలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రభుత్వం సంతోషంగా అంగీకరించగలదని అన్నారు

గోల్డ్‌కాండ్ల పట పర్జల ఆసక్తి

బొంబాయి నవంబరు 10

దేశరక్షణ గోల్డ్ బాండ్ పథకాన్ని ప్రజలు కనబరుస్తున్న ఆసక్తి ప్రోత్సాహకరంగానే ఉన్నప్పటికీ, ఆశ్చర్యపోయి దగినంత గొప్పగా ఏమీలేదని నేడిక్కడ తెలియవచ్చింది.

నాల్గవ ప్రణాళికలో ఆదికాహారోత్పత్తి రాష్ట్రం పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10

మైనర్ ఇరిగేషన్ పథకాలకు పెద్ద పెద్దచెరువులకు మరమ్మతులకార్యక్రమానికి ప్రాధాన్యతనివ్వడంద్వారా పాలుగవ ప్రణాళికలో ఆదికాహారోత్పత్తి పాధనకు రాష్ట్రసన్నద్ధమవుతున్నది.

ఇతోధికంగా ఎరువులను వరదరా చేయడం అవసరమని కేంద్రాన్ని రాష్ట్రగట్టిగా కోరగలదని కూడా అధికారికంగా తెలిసింది.

పాలుగవ ప్రణాళిక తొలి సంవత్సరంలో 8 లక్షల 34 వేల టన్నుల ఆహార ధాన్యాలను అదనంగా ఉత్పత్తి చేయాలని శాస్త్రవిశారదులు లక్ష్యం నిర్ణయించారు. రైతుంగు సెటిస్ - 1 రకంవంటి వరిపంట వేయాలని సంకల్పించారు మామూలు పైరులకంటే ఈ పైరులవల్ల ఉత్పత్తి మూడురెట్లు పెరుగుతుంది. అయితే ఎరువులకూడా అదే విధంగా వాడాలి కాబట్టి రాష్ట్రానికి ఎనిమిదివందల లక్షలటన్నుల ఎరువు అవసరమవుతుంది ఈ సంవత్సరంలో సరిగా ఎంత ఉత్పత్తి సాధించాలనే లక్ష్యాన్ని రాష్ట్ర ప్రణాళికపై వచ్చేవారం ఢిల్లీలో జరిగే సమావేశంలో నిర్ణయిస్తారు.

మన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కేటాయించిన 31 కోట్ల రూపాయల మొత్తాన్ని ప్లానింగ్ కమిషన్ తగ్గించదని అధికారులు భావిస్తున్నారు

అనావృష్టివల్ల ఈ సంవత్సరం పంట నిర్ణీతలక్ష్యంకంటే 6 లక్షల 6 వేలటన్నులు తగ్గవచ్చని భావిస్తున్నారు.

ఎస్. ఎస్. పి. పై పి.యస్.పి. ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబర్ 10 (యు ఎస్ ఐ)

ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ వ్యతిరేక శక్తులతో కూడిన అతివాదకమ్యూనిస్టు పార్టీతో పొత్తు కలుపుకొని త్రివేంద్రం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీచేయడంవల్ల ఎస్.ఎస్.పి అవకాశవాద ధోరణి వ్యక్తమవుతున్నదని ప్రజా సోషలిస్టుపార్టీ కేంద్రకార్యదర్శి వర్గం నేడు ఆరోపించింది.

సింధునదీ జలాలపై ప్రభుత్వ చర్యకు ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 10 (పి.టి.ఐ, యు. ఎస్. ఐ)

సింధు నదీ ప్రాంతాభివృద్ధికై ప్రపంచ బ్యాంకు కు నుసరించి విరాళాన్ని పాకిస్తాన్ రక్షణ కార్యక్రమానికి మళ్ళించడం జరగదని "బిలు హామీలు" లభించాయని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు లోక్ సభలో చెప్పారు

సింధు నదీజలాల ఒప్పందంకింద ఎనిమిదికోట్ల రూపాయల బాయిదా మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయం కొనసాగుతుందు ఈ హామీలను దృష్టిలో పెట్టుకోవడమేకాక ఇతర అంశాలను కూడా పరిశీలించడంజరిగినదని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించినప్పటికీ ఇండియా తన లోగడబాగాలాకు కట్టుబడిఉన్నదని విషయం ప్రపంచానికి స్పష్టంచేయడానికి తీర్మానం నిర్ణయంగైకొన్నామని కూడా ఆయన చెప్పారు.

ప్రధాన రాజకీయ కారణాలవల్ల ఈ విధంగా ఆ ఒప్పందాన్ని పాటించవలసి వచ్చినదో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వివరించాలని అంతకు ముందు సభ్యులు పట్టుపట్టారు

ఈ విషయంపై ప్రభుత్వ చర్యను ఆమోదించడానికి దేశించిన తీర్మానాన్ని డాక్టర్ కె ఎల్. రావు అంతకుముందు ప్రవేశపెట్టారు.

ఈ చర్యకై కొనసాగడానికి గల రాజకీయ కారణాలను వివరించనందుకు నిరసనగా శ్రీ భాగీరథ్ నాయక్ శాస్త్రి జనసంఘం ఎస్ ఎస్ పి. పి.యస్.పి ఇండిపెండెంట్ సభ్యులు వాకౌట్ చేశారు. ప్రభుత్వ చర్యను వారు విమర్శించారు

అంతలోనే మంత్రివర్గ అత్యవసర సమావేశమందివచ్చి ప్రధానిసమాధానం ఇచ్చిన అనంతరం తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ఓయత్నామ్‌పై రష్యా సూచనకు చైనా తిరస్కృతి

పెకింగ్ నవంబర్ 11 (రాయిటర్)

వియత్నాం సమస్యను పరిష్కరించే విషయంలో అమెరికాకు తోడ్పడవలసిందని రష్యా ఈ పడాది చివరలో కోరినట్లు చైనా ప్రతికలు నేడు పేర్కొన్నాయి. పెకింగ్‌లోని కమ్యూనిస్టు వాయకులు ఈ సూచనను తోసిపెసారు కమ్యూనిస్టు పార్టీ పత్రికలు పీపుల్స్ డైలీ రెడ్‌పాగ్ ప్రతికలు దీనిపై విమర్శిస్తూ ఒక సుదీర్ఘమైన వ్యాసాన్ని ప్రచురించాయి పారీయట్ పథాని అతిక్కి కొనసాగిన సమావేశంలో వియత్నాంకు పెకింగ్‌కు వచ్చినపుడు ఇయ ఈ సూచన చేసినట్లు చైనా వార్తాసంస్థ న్యూస్‌లో పేర్కొన్నది.

బోయిరా వద్ద తిరిగి పాక్ కాల్పులు

కలకత్తా, నవంబర్ 11 (పిటిఐ)

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం వాడియా జిల్లాలోని-నపురా చంద్రపూర్ పరిహద్దు గ్రామంపైన 24 పరగణాల లోని బోయిరాపైన నేటి ఉదయం మంచి తిరిగి కాల్పులు ప్రారంభించినట్టు రాష్ట్ర పోలీసు కేంద్ర కార్యాలయానికి అందినసమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

భారత పరిహద్దు పోలీసులు రెండు చోట్లలోను ఎదురుకాల్పులు జరిపారు. మన వైపున జవ పట్టమేమీ జరగలేదు.

అస్సామ్-తూర్పు పాక్ సరిహద్దులో కంచె వేయాలని ప్రతిపాదన

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శ్రీ హాథీ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 10 (యు.ఎన్.ఐ)

అస్సామ్ - తూర్పు పాకిస్తాన్‌లోని కొన్ని ప్రదేశాలలో అక్రమ ప్రవేశాలను అరికట్టడానికై కంచె వేయించాలనే ప్రతిపాదన కేంద్రప్రభుత్వం పరిశీలనలోనున్నదని దేశీయ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ హాథీ నేడు లోక్ సభలో చెప్పారు.

ఖచితంగా ఏయే ప్రాంతాలలో కంచె వేయించాలి దానికి ఎంతఖర్చు కాగలదు. ఈ పథకాన్ని అమలుపరచడం సాధ్యమేనా అనే అంశాలపై పరిశీలనకు సరిహద్దు భద్రతల డైరెక్టర్ జనరల్‌ను ఆ ప్రాంతానికి పంపించడం జరిగినదని ఆయన చెప్పారు.

సరిహద్దులలో కంచె వేయించడానికి అస్సామ్ ఎప్పుడూ అభ్యంతరం తెలుపలేదని శ్రీ పి-దా శ్రీ హేమ్ బారువా ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కాల్పుల విరమణ పొడిగింపునకు నాగాల సమ్మతి

కొహిమా, నవంబర్ 11 (యు ఎన్ ఐ)

కాల్పులవిరమణను నవంబర్ 16వ తేదీనుండి రెండు నెలలపాటు పొడిగించడానికి అజాత నాగా వాయకులు అంగీకరించారు

ఈ విషయాన్ని నేటిఉదయం శాంతి సంఘానికి తెలియచేశారు.

కాన్వూర్ వ్యాపారి వ్యవహారంపై లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ నవంబర్ 11 (పి.టి.ఐ)

దేశ ద్రోహకరమైన చర్యలకు పాల్పడ్డారని నేరంపై అరెస్టుచేసిన కాన్పూర్ వ్యాపారి శ్యామ్ బిహారీ వేతన రక్షణ చట్టాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనే పత్రికావార్తల అరోపణను కేంద్ర హోంమంత్రి శ్రీ నందా తోసిపుచ్చారు. ఈ కేసు దర్యాప్తును సి బి ఐకి అప్పగించడం జరిగినదని దర్యాప్తు సమర్థవంతంగా జరుగగలదని ఆయన పోతి ఇచ్చారు.

ఇనుపరేకులను పాకిస్తానకు పంపిస్తున్నాడనే నేరంపై అరెస్టు చేసిన కాన్పూరు వర్తకుని వ్యవహారంపై లోక్ సభలో ప్రశ్నల నేరంపరకు సమాధానం చెబుతూ శ్రీ నందా పై విధంగా అన్నారు

కాన్పూర్ నుండి యీ వర్తకుడు అహమ్మదాబాద్ నుండి లోపల కొన్నారాకు బుక్ చేసిన 102 ఇనుపరేకుల పార్సెళ్ళను జూలై 7వ తేదీన రోతిసులు పట్టుకున్నారు ఈ రేకులను పాకిస్తాన్‌కు అక్రమ రవాణాచేయాలనే దురుద్దేశ్యంతో వాటిని అక్కడకు పంపినట్టు విచారణలో తెలివది క్లీరింగ్ ఏజెంట్ బాబ్బూలాల్ తిమర్పొన్న మేజస్ట్రేట్ కు లంచం ఇవ్వడానికి ప్రయత్నించగా పారిశ్రామిక వేతన సెప్టెంబర్ 1వ తేదీన మేజిస్ట్రేట్ ఇంట్లో అరెస్టు చేశారు.

స్మిత్‌తో విల్సన్ చివరి నిముషంచర్చలు

అక్రమ స్వాతంత్ర్య ప్రకటనను వారించడానికి యత్నం

లండన్, నవంబర్ 11 (రాయిటర్)

రొడీషియా శ్వేత జాతీయుల మైనారిటీ ప్రభుత్వం అక్రమంగా స్వాతంత్ర్యం ప్రకటించుకోవడాన్ని నిరోధించడానికి చివరినిముషం ప్రయత్నంచేసే తలంపుతో ప్రధానివిల్సన్ నేడు ఉదయం ఇయాన్‌స్మిత్‌తో టెలిఫోన్‌లో మాట్లాడారు

నిన్న విల్సన్ స్మిత్‌కు వ్రాసిన వైర్లెస్ ఉత్తరంగురించి ఉభయులూ చర్చించుకున్నారు. ఆ లేఖ ఇంకా రహస్యంగానే ఉంది. ప్రచురణకు విడుదల చేయలేదు.

బ్రిటన్ పంపించినంత మట్టుకు రొడీషియాను కోరినప్పుడు స్వాతంత్ర్య సమస్య పరిశీలనకై రాయల్ కమిషన్ నియామకానికి అడ్డు రాగలవేంలేవు

నిన్న రాత్రి దాదాపు బ్రిటన్ హైకమిషనర్ జాన్ జాన్‌సన్‌తోమాట్లాడి అనంతరం విల్సన్ ఉదయం 6 గంటలకు స్మిత్‌తో మాట్లాడారు.

రాజ్యాలగ బద్ధంగా వ్యవహరిస్తూ విధేయతను ప్రదర్శించాలని ఎలిజబెత్ రాణి రొడీషియా ప్రజలకు విజ్ఞప్తి చేసారు

కామన్వెల్త్ నుండి వేరుకావడం ద్వారా రొడీషియా శాశ్వతంగా దుఃఖం తెచ్చుకోగలదని ఆమె ఇయన్ స్మిత్ వ్రాసిన లేఖకు సమాధానంలో ఆమె పేర్కొన్నారు.

రాణి లేఖకు స్మిత్ వ్రాసిన సమాధానంలో జాతివివక్షధోరణిని, సంప్రదాయాలను ఎవరూ తెలుసుకోలేని జాలరని కామన్వెల్త్ రొడీషియాను

విధి నిర్వహణలో మృతి చెందిన రైల్వే సిబ్బంది స్మారక ఫలకాలు

గద్వాల్ రోడ్, రాజస్థాన్, నవంబర్ 10 (పి.టి.ఐ)

భారత పాకిస్తాన్ సంఘర్షణల సందర్భంలో తమ విధులను నిర్వహిస్తూ ప్రాణాలను అర్పించిన రైల్వే ఉద్యోగుల స్మృతి చిహ్నంగా రైల్వే స్టేషన్లలో స్మారక ఫలకాలను నెలకొల్పుతున్నారు రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ కృపాల్ సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

పాకిస్తాన్ దాడి జరిగినప్పుడుగద్వాల్ రోడ్ స్టేషన్‌లో 14మంది రైల్వేఉద్యోగులు మరణించారు.

చిన్నకారు పథకాన్ని విరమించే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 11 (యుఎస్ ఐ)

చిన్న మోటారు కారు నిర్మాణంపై ప్రభుత్వం స్థిరమైన నిర్ణయంతీసుకోవాలని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు పట్టుబట్టారు చాలాకాలం నుండి ఈ సమస్య అనిశ్చిత స్థితిలో వుందని ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయానికి రావాలని వారు కోరారు.

మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అన్ని పాలకులను పాలింగ్ కమిషన్ పరిశీలించి పాలుగవ ప్రణాళికలో చేర్చవలసిన ప్రాధాన్యతను నిర్ణయిస్తుందని పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు పరిశ్రమలు సహాయశాఖమంత్రి శ్రీ టి యస్ సింగ్ జవాబు చెప్పారు. ప్లానింగుకమిషన్ సమీక్ష కార్యక్రమం పూర్తిఅయ్యే వర్షంలో. చిన్నకారు నిర్మాణంపై కష్టమైన నిర్ణయానికి రావడం కుదిరి పథకం మంత్రి చెప్పారు.

చిన్న కారు నిర్మాణంతోపాటు మంత్రి పెక్కుభాగ్దానాలు చేశారని ఈ భాగ్దానాలలో ఎన్ని ఆచరణలోకి వచ్చాయి తెలుపాలని శ్రీ ఐ. కె. గుజ్రాల్ ప్రశ్నించారు.

భాగ్దానాలు చేసినపుడు పాకిస్తాన్ దురాక్రమణ జరుగుతుందని ఎవ్వరు ఊహించలేదని మంత్రి సమాధానం చెప్పారు పరిస్థితులలో వచ్చినమార్పుల దృష్ట్యా భాగ్దానాలను ఆయన నిలబెట్టుకోలేదని నిందించడం న్యాయంకాదని శ్రీ సింగ్ చెప్పారు.

దేశంలో లభించే సమృద్ధి వనరులను ఉపయోగించి చిన్నకారును, హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీ 6 వేల రూపాయల ఖరీదుకు నిర్మాణం చేయగలదని మైసూరు ముఖ్యమంత్రి తనకు తెలియవరచినట్టు శ్రీ ముత్తు గోవిందరెడ్డికి మంత్రి చెప్పారు ఈ ప్రతిపాదన ఇంకా ప్రభుత్వ పరిశీలనలో వుంది.

కొన్ని ప్రాధాన్యతలను పాలుగవ ప్రణాళికలో చేర్చాలని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన విజ్ఞప్తులను ఇప్పుడు ప్లానింగుకమిషన్ తిరిగి పరిశీలిస్తూందని శ్రీ రాంగోపాల్ గుప్తకు కేంద్రమంత్రి చెప్పారు.

పైవేటురంగంలో చిన్నకారులను ఉత్పత్తిచేయాలనే ప్రతిపాదన అడుగుపడిపోయినట్టు కనపడుతూందని శ్రీ సింగ్ కుమారి శాంత జాపిష్టకు తెలిపారు.

పంచాంగం

శుక్రవారం, నవంబర్-12

స్వస్తి శ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర కార్తీక కృష్ణ తదియ. ఉదయం గం॥ 6-59 నిలవరకు, తదు పరి తదియ. రాత్రి 12 గం॥ తెల్ల వారుజామున గం॥ 5-15 నిలవరకు తదుపరి పంచమి. మృగశిర మధ్యాహ్నం గం॥ 3-08 నిలవరకు తదుపరి ఆర్ద్ర. వర్జ్యం: ఉదయం గం॥ 6-19 నుండి గం॥ 8-52 నిల వరకు. మరల రాత్రి గం॥ 11-08 నిల నుండి గం॥ 12-08 నిల వరకు

దినమంతా సాధారణంగా అనుకూలంగాను, ఉదయం వ్యాపార, ఆర్థిక సంబంధ విషయాలకూ, ప్రజా సంబంధాలకు, కిరాణాలకు అనుకూలముగాను.

మధ్యాహ్న సాయంసమయములు వివాహాలకు, కిరాణాలకు, ప్రయాణములకు ఇంటి భూములు కొనుగోలు చేయుటకు అనుకూలం కాదు.

వ్యాపార రంగం: బంగారము, వెండి, గింజలు ధర యథాతథంగా ఉండును. స్టాకులు, షేర్ల ధరలు తగ్గును.

ఆంధ్రభూమి

శుక్రవారం 12, నవంబర్ 65

విస్మరింపబడుతున్న అభ్యుదయ లక్ష్యాలు

ఆదినంగా ధన సేకరణకు కొత్త మార్గాలు ఎన్ని ఉన్నాయో ఎన్ని ఉండగలవో వాటన్నింటిని కనిపెట్టి తక్షణం అనుసరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఒక కొత్త ఆలోచన స్ఫురిస్తే చాలు. వెంటనే అమలులో పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి

ఇప్పుడు ప్రభుత్వానికి ఎక్కువ ధనం అవసరమవేది ఎవరూ కాదనరు. పాకిస్తాన్‌తో జరిగిన పోరాటం, రక్షణ పాటవం పెంపుదల, పెరిగిపోతున్న ప్రాణాంగు వ్యయం, వీటన్నింటివల్లా ప్రభుత్వం పైన అదనపు భారం పడింది. పైగా, విదేశ ఆర్థిక సహాయం హఠాత్తుగా ఆగిపోయింది. అదివరకు వాగ్దానంచేసిన సహాయాన్నికూడా ఆగిపోయింది. అమెరికన్ రాజ్యాలు నిలుపు చేసి తికమకలు పెడుతున్నాయి. ఒక్క రష్యా మినహా తక్కిన దేశాలధోరణి మారిపోయి ప్రతీదీ అనిశ్చితంగా ఉంది. అంచనాలు చెదిరిపోయి, ముమ్మరం కర్తవ్యంగురించి ప్రభుత్వం జిజ్ఞాసలో పడింది.

ప్రభుత్వపుయిబ్బందిని అంతవరకూ అర్థంచేసుకోవచ్చు; దేశాన్ని రక్షించుకుని ప్రస్తుత కష్టాలనుండి బైటపడడం కోసం జాతీయావసరాలు సంఘటితమై అవసరమైన త్యాగాన్ని చేసి ప్రభుత్వానికి బలం, చేకూర్చాలి. ప్రజానీకానికి అపాటి దేశభక్తి ఉంది.

అతే ఒక ముఖ్యవిషయం; త్యాగం చెయ్యవలసిన బాధ్యత ప్రజలపై ఉన్నట్టుగానే, ఏ వర్గంపైన ఎంత భారాన్ని వేయవచ్చునో ప్రాజ్ఞతతో ఆలోచించి సరియైన, సవ్యమైన విధానాలను అనుసరించవలసిన బాధ్యతకూడా ప్రభుత్వాలపైన ఉంది. అత్యవసర పరిస్థితి వచ్చింది కాబటి ఎడాపెడా ప్రభుత్వం విజృంభించి తాంధే శాతం భారాన్ని సామాన్య, మధ్య తరగతి ప్రజలపైన వేయడం ప్రభుత్వాలకు నైతికంగా తగనిపని. ధనిక వర్గాలపట్టపాడికగా ప్రవర్తించడంవల్ల మున్ముందు సత్ఫలితాలు కలుగవు. త్యాగం చేసే శక్తి ఎక్కువున్నవారిని తేలికగా పిడిచిపెట్టి యిప్పటికే తలకు మించిన భారాన్ని మోస్తున్న సామాన్య మధ్య తరగతులను యింకాయింకా త్యాగంచేయమనడం సమంజసం కాదు.

అవర్గాలపట్ల ప్రభుత్వాలు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తిస్తున్నాయా? పాలకులు ఆలోచించాలి

కర్తవ్య నిర్వహణ అనేది ఏకపక్షంగా ఉండదు; పాలకులు ఆ సత్యాన్ని గమనించి తమ విధులను సక్రమంగా నెరవేర్చాలి. ఇండో-పాక్ యుద్ధం తర్వాత స్పష్టంగా ఒక మార్పు గోచరిస్తున్నది. "సోషలిజమ్" అనే మాటను ఉచ్చరించడంకూడా పాలక వర్గం మానేసింది. ప్రధానితో సహా అగ్రనాయకులందరూ ఆమాటను వాడడం విరమించారు.

కాంగ్రెస్ మూలసిద్ధాంతాలు మారిపోయాయా? అదివరకైనా సోషలిజమంటే వాళ్ళకు నిజంగా నమ్మకం ఉందనికాదు కనీసం మాట వరసకైనా అనేవారు. అదికూడా అప్పుడు మానుకున్నారు. ఎందువల్ల?

కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ధనసేకరణమార్గాలను పరిశీలించితే నాయకుల ఆలోచనలలో పెద్ద మార్పు వచ్చిందనేది స్పష్టంగా తెలుస్తున్నది

టిటికె. గారు పన్నుల వ్యవసనలో సర్దుబాట్ల గురించి సూచిస్తున్నారు. అవన్నీ ధనిక వర్గాలపైనున్న బరువుతగ్గించి, సామాన్యుడి భారాన్ని ఎక్కువచేసేపద్ధతిలో ఉన్నాయి సంపన్నవర్గాలను మంచి చేసుకోవాలనే తహతహ ఎక్కువవుతున్నది.

అలాగే గోలుబాండ పథకాన్ని తీసుకుందాము. బంగారం నిల్వలు ఎవరివద్ద ఎక్కువగా ఉన్నాయి? కుబేరులవంటి శేఠ్‌జీలున్నారు వాళ్ళవద్ద గుప్తంగా మణుగులకొద్దీ బంగారం ఉంది వాళ్ళెవరూ ముందుకురావడం లేదు. గుప్‌చుప్‌గా ఊరుకున్నారు ప్రభుత్వం వాళ్ళతో లికిపోదు. అదేవిధంగా ఐదు వందల మంది మాజీ సంస్థానాధీశ్వరులున్నారు. వాళ్ళందరికీ పింఛనూ కేంద్ర ప్రభుత్వం కోటాకోటి రూపాయిలు భరణంగా యిస్తున్నది. వాళ్ళభరణాన్ని అత్యవసర పరిస్థితిలో పూర్తిగా నిలుపు చేయడం సమంజసం. పోనీ, కేంద్రానికి అంత ధైర్యం లేదనుకుందాము. కనీసం వీళ్ళవద్ద నుండి భాగం తగ్గించవచ్చుగదా!

అదికూడా చెయ్యరు. వాళ్ళచేత కొంచెమైనా త్యాగం చేయించడమంటే కేంద్రానికి మొహమాటం. అంతేగాదు: ఆ సంస్థానాధీశ్వరులు చాలామంది దగ్గిర నేటికి సమృద్ధిగా బంగారం నిల్వలున్నాయి దేశంకోసం ఆ సంస్థానాధీశ్వరులు చేస్తున్న త్యాగం ఏమిటో ఇప్పుడు కనిపిస్తోంది మరెప్పుడు త్యాగంచేస్తారు? వాళ్ళు ఉలక్కుండా పలక్కుండా కూర్చున్నారు. వాళ్లను కదిలించవలసిన కర్తవ్యం ప్రభుత్వానికి లేదా? ఇదంతా ప్రజలు గమనించడం లేదనుకోవడం పొరపాటు. గమనిస్తూనే ఉన్నారు ప్రభుత్వం కొంత కదిలితే బాగుండునని ఎదురు చూస్తున్నారు.

పాలకవర్గంవారు చరిత్ర పుటలు తిరగవేసి చూస్తూండాలి. యుగాలలోకూడా యిలాంటి పరిస్థితి ఎన్నడూ ఉండేది కాదని తెలుస్తుంది. ప్యూడల్ యుగాలలో రాజ్యరక్షణకు ధనాన్ని సమకూర్చేబాధ్యత రాజులూ, జమీందార్లూ, ధనికవర్గాలవారు పూర్తిగా వహించేవారు. తక్కిన త్యాగాలు చేసే బాధ్యత ప్రజాసామాన్యానిది.

అంతకన్న అభ్యుదయకరమైనది అనుకుంటున్న ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో ధనికవర్గాల కర్తవ్యమేమిటి?

అన్ని ప్రయత్నాలు ధన సేకరణకు చేస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అధిక ధరలను అరికట్టే అవసరాన్ని దాదాపు మరిచిపోయాయి.

ఆహార వస్తువుల ధరలు చూస్తే గంటగంటకూ పెరిగిపోతున్నాయి. పెరుగుదలకు అక్రమలాభతృష్ణతప్ప మరొక కారణంలేదు. ప్రభుత్వం అరికట్టదు.

వేతనాలపై జీవించేవారి కొనుగోలుశక్తి దినదినమూ క్షీణిస్తున్నది. ధరలను అరికట్టలేని ప్రభుత్వం పన్నులను మాత్రం ఎక్కువచేసుకుంటూ పోతుంది

భూమిశిస్తును పెంచడానికి అన్ని రాష్ట్రాలూ అంగీకరిమన్నవని కేంద్రం అంటున్నది సన్నకారు రైతుల సంగతేమిటి? శిస్తు పెంచేబదులు వ్యవసాయ ఆదాయాలపై "ఇన్‌కమ్‌టాక్స్" విధించరాదా? అగ్రకోత్పత్తి కోసం వ్యవసాయాన్ని 'జాయింట్ స్టాక్'లపనేనీలకు అప్పగించే పథకం అమలు జరిగితే, అంతటితో భూస్వామ్య నిర్మూలనకు స్వస్తి చెప్పినట్లే లెక్క.

నిర్బంధపొదుపుపథకాన్ని ప్రవేశపెడతానని మన రాష్ట్ర ఆర్థికమంత్రి అంటున్నారు రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వకార్యాలయాల నిబ్బందికీ, పబ్లిక్ సెక్టర్ పరిశ్రమల సిబ్బందికీ దాని నెలా వర్తింప చేస్తారు? మొరార్జీ దేశాయ్ ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా అందరికీ బాధ కలిగించిన పథకాన్ని రాష్ట్రస్థాయిలో మన ఆర్థిక మంత్రి చేపట్టనున్నారు. వేతనాలపై జీవించేవారికది గోరుచుట్టుపై రోకలిపోటు. ఆదాయంపన్ను, ప్రావిడెంటు ఫండు, రక్షణనిధికివిరాళాలు, సెపనల్ సేవింగ్స్‌బాండులు, తక్షణం పెరిగిపోయే ధరలు-యివన్నీ చాలవన్నట్టు కొత్త బరువులు వచ్చి పడుతున్నాయి.

అత్యవసర పరిస్థితి పేరిట దేశంలో, పాలక వర్గంలో "రెటిను" శక్తులు బలపడుతున్నాయి. అభ్యుదయ నిరోధకులు ప్రజాస్వామ్య సోషలిజం స్థానంలో ధనిక స్వామ్యాన్ని నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నారు. దేశ ప్రగతికి యిది మంచి పరిణామంకాదు. అభ్యుదయ శక్తులు సకాలంలో మేల్కొని రైటిస్టు పోకడలను అరికట్ట వలసి ఉంది.

భూమి అభివృద్ధి పనులకు వ్యవసాయ రిఫైనాన్స్ కార్పొరేషన్ సహాయం

న్యూఢిల్లీ నవంబర్ 11 యు ఎన్ ఐ. ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్ మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు ఈ సంవత్సరంలో - అక్టోబర్ నాటికి భూమి అభివృద్ధి పనులకు 892.746 లక్షల ఖర్చుతో 11 పథకాలను వ్యవసాయ రిఫైనాన్స్ కార్పొరేషన్ ఆమోదించింది.

ఈ పథకాల వ్యయానికి కార్పొరేషన్ అదే సహాయం 81.02 లక్షలకు ఇందులో బాగుపరచకూడని రాష్ట్రాలు భరించవలసిన అప్పు 74.720 లక్షలు.

రాజ్యసభలో శ్రీ బి. ఎన్. జాదవ్ ప్రశ్నకు సమాధానంగా ఆర్థికశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ విషయాలు తెలియజేశారు.

అధికాహారోత్పత్తి రాష్ట్ర సదస్సు చర్చించిన విషయములు

వ్యవసాయ 1,2 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రభోనంద రెడ్డిగారు ఏర్పాటుచేసిన అధికాహారోత్పత్తి సదస్సులో చర్చించిన విషయాలను తిరుగొన్న నిర్ణయాలను పరిశీలిద్దాం.

కృష్ణా జిల్లాలో మెయిన్ కాల్వ ఆలో గత 20 ఏళ్ళుగా రిపేర్లుతేలేవు 4-5 అడుగుల పూడిక ఒండ్రు పేరుకుపోయింది. అందువల్ల రావలసిన నీటిలోని దాదాపు సుమారు 60 వంతుల నీరే ప్రస్తుతం సరఫరా అవుతున్నది. హెడ్ స్లూయిస్‌లు డి మోడలుదేనీ బాటిని పెంచకపోతే జిల్లాలో పెరిగిన ఆయకట్టుకు సకాలంలో సక్రమంగా నీరు సరఫరా కాదు.

అలాగే గోదావరిజిల్లాకిందకూడా పెన్నాజిల్లాలో ఆనకట్టు మరమత్తులే జరగడంలేదు. కనిగిరి రిజర్వాయరు కట్టలను బలపరిచి మరో రెండడుగులు నీటి మట్టాన్ని పెంచితే అదనంగా మరికొంత ఆయకట్టుకు పెంచవచ్చు పెన్నాజిల్లాలో కాల్వలు తూములు రిమోడలింగుకూడా జరగలేదు. స్పష్టమైంది.

ఇరిగేషన్ డిపార్టుమెంటు ఇంజనీర్లు పై విషయములు వాస్తవమేనని అంగీకరించారు. మెయిన్ కాలవలలో 4-5 మైళ్లు అడ్డు పేరుకొన్నదనీ దీనినిజియుటకు సూపర్ యిజ్ యునియన్ నుండి 11 డ్రెడ్జర్లు మన కొనుగోలుచేయాలనీ, వాటిని పట్టేచేయటానికి రష్యా అధికారులు సిద్ధంగా ఉన్నారనీ అయితే కేంద్ర ఆర్థిక శాఖవారు ఇంకా అందుకు అనుమతించకపోవడం చెప్పారు. మార్చి బాటికి డ్రెడ్జర్లువస్తే వాటితోనే అని రాకపోతే మరుసటి సంవత్సరం రానున్న వేసవిలో తప్పక మెయిన్ కాలవలలో పూడికతీయడానికి కార్యక్రమం జరుగుతుందని అధికారులు చెప్పారు ఇందుకు 10 వేల మంది గ్రామీణ నిరుద్యోగులను పూర్తిగా వినియోగిస్తారు. కృష్ణా మెయిన్ కాలవలలో పూడిక తీయడానికి 4 లక్షల లక్షల రూపాయల ఖర్చు అవుతుంది. గోదావరి డెల్టా మెయిన్ కాలవల రిపేర్లకు కూడా ఇంతే ఖర్చు అవుతుంది. పెన్నాడెల్టా మెయిన్ కాలవ రిపేర్లకు 6.4 లక్షలు ఖర్చవుతుందనీ ఈ మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేస్తుందని తలయ్య యయబడినది

నదీ నుండి మెయిన్ కాలవలలోకి ఇంత ఒండ్రు రాకుండా నివారించడానికి ఏమి చెయ్యాలనే విషయాన్ని రిసెర్చ్ చేయించాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డా॥ కె. యల్. రావుగారు సూచించడమేగాక అందుకు అంగీకారం చెప్పారు.

హెడ్ స్లూయిజ్‌లను రిమోడల్ చేసి పెంచవలసిన అవసరాన్ని అంగీకరించినా ఈ విషయం తుంగభద్ర దగ్గిర తర్కించబడనూ లేదు. ఎట్టి నిర్ణయమూ తీసుకోబడనూ లేదు.

పెన్నడెల్టాలో కాల్వలూ, తూములు రిమోడలింగ్ జరుగుతూందని చెప్పారు. కనిగిరి రిజర్వాయరు కట్టను బలపరచి ఎత్తు పెంచే విషయమే ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారు నివేదిక వచ్చిన తరువాత ఆలోచించబడుతుందని తేల్చారు.

మురుగునీటి కాల్వలు

డెల్టా ప్రాంతాలలో మురుగునీటి పదుపాయాలు సక్రమంగాలేక, మురుగు కాల్వలు మరమ్మత్తులులేక పూడిపోయి నందున పంటేటా పేల యకరాలలోపంట దెబ్బతిని పోతోందని అనేక వివరాలు చెప్పబడ్డాయి. కృష్ణాజిల్లాలో గుండెరు లాంటిబాటిని, గుంటూరు జిల్లాలో అప్పాపురం ప్రాంతాలలాంటి బాటిని

పై. వి. కృష్ణారావు

వర్కింగ్ కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.

పత్తిరం చేయటానికి మాచించటంజరిగింది మురుగు కాల్వల మరమ్మత్తులకు ప్రస్తుతం వ్యయించాలనే ఖర్చు అయిపడుతోందని, ఈ మొత్తాన్ని పెంచాలని కోరటం జరిగింది.

ఈ సమస్యపై ప్రభుత్వం నియమించిన మిత్రాకమిటీ రిపోర్టు వచ్చిన తరువాత దీనిపై వారిగా మురుగు కాల్వల మరమత్తు తీసుకోబడుతుందని ముఖ్యమైన ప్రదేశాలలో కలిపిన ప్రదేశంనుండి పూడిపోయినందువల్ల నీటిని వెడలచేయాలనే మాచనను మిత్రా కమిటీ చేయబోతోందని, మురుగునీటి పదుపాయలకు ఎక్కువ నిధులు కేటాయించాలని మిత్రా కమిటీ నివేదికలో సిఫార్సు చేయబడింది. ఈ నివేదిక ఈ నెలాఖరుకు ప్రభుత్వానికి అందచేయ బడుతుందని తెలిపారు.

మురుగునీటి కాల్వలు

ఏటా ఎకరం వక్కంటికి మూడు, నాలు బస్తాలవంటి నష్టపడుతున్నప్పుడు మురుగుకాల్వల మరమత్తుకోసం ప్రత్యేకంగా "డ్రయినేజి ఫండు" అనేదేదీ విధించి దానికోసం ప్రభుత్వం మరికొంత నిధులను కేటాయించి, వాటిని త్వరగా మురుగు కాల్వలను బాగు చేయడం అవసరమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ ప్రత్యేకనిధి మిగతా జిల్లాలవారిపై పడదని, మూడునాలు గేళ్లు మాత్రమే ఇది అమలులో ఉంటుందని తెలియజేశారు.

తుంగభద్ర దిగువకాల్వ

తుంగభద్ర దిగువకాల్వ మైసూరు రాష్ట్రంనుండి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించేచోటకాల్వలో 790 క్యూసెక్కులనీరు వుండాలి. కాని ఇంతవరకు ఎప్పుడూ ఇంత నీరు వస్తుంటేలేదు. 600-650 క్యూసెక్కుల నీరుమాత్రమే వస్తోంది. ఇటీవల కాల్వపై రెండు ప్రదేశాలలో కాల్వలు గండ్లు పెట్టి నీటి ప్రవాహాన్ని కొల్లగొట్టుతున్నాయి. మైసూరు ప్రభుత్వం దిగువ కాల్వలోనుండి రెండువందలపది కూపీకులనీటిని అదనంగా వాడుకుంటోంది ముఖ్యంగా వారి పొలములో మన్న కలాపురం చెరువులోనికి ఈ నీటిని మైసూరు ప్రభుత్వం తీసుకుంటోంది. పూర్తి నీరు వదలకపోవడానికి కాల్వలలోని లోట్లేనని మైసూరు ప్రభుత్వం వాదిస్తోంది. ఇదికూడా కొంత వరకు నిజమేనని చెల్లడయింది. ప్రతి ఏడాది మెయిన్ కాల్వకు రెండు, మూడు పర్యాయములు. కొన్ని సందర్భాలలో ఐదారు పర్యాయములు కూడా గండ్లుపడుతున్నాయి. దీనికి కారణం కాల్వ తగినంత వెడల్పుగా లేదని, కాల్వగట్టులు ఎత్తుగా లేవని తెలిసింది. పరోక్షముగా కారణం దిగువ కాల్వ దాదాపు 30 మైళ్ళదూరం చనిట భూమిగుండా ప్రవహించుతోంది. ఇన్నట తరుచుగండ్లు పడటానికి, కారణమవుతోంది.

అందువల్ల ఇప్పుడు కాల్వ వెడల్పు పెంచడం, గట్టు ఎత్తుపెంచడం చనిట మట్టి ఉన్నచోట్ల కాల్వలో సిమెంటు పూత పూయడం అవసరమని స్పష్టమయింది

తుంగభద్ర బోర్డు కొటి ముప్పై లక్షలు ఖర్చుకాగల ఒక పథకాన్ని తయారు చేసిందని తెలిసింది. వెంటనే ఈ పథకానికి అవసరమైన మరమత్తులు తప్పక చేయాలని నిర్ణయం తీసుకోబడింది.

తుంగభద్ర నీటి పంపిణీ విషయాన్ని చూడటానికి నియమించబడిన బోర్డులో వివాదం వచ్చినప్పుడు చట్ట ప్రకారం రాష్ట్రపతికి నివేదించి ఆయన అవార్డును కోరడానికి అవకాశం ఉన్నదని అందువల్ల, ఈ విషయమై రాష్ట్రపతి అవార్డును కోరడమే మంచిదని పరమ్ అభిప్రాయపడింది

తుంగభద్ర దిగువ కాల్వలో వచ్చే నీటిని ఎక్కడ యినా రిజర్వాయిరు నిర్మించి కొంత నిల్వచేయగలరు, అవసరమైనప్పుడు వాడుకోడానికి వీలవుతుందేమో పరిశీలించాలని ఒక సూచన చేయబడింది. యిది సాధ్యమయినది. అయితే హంద్రీ నదిపై ప్రత్యేక ప్రాజెక్టుగా రూపొందించి, కాల్వపై ప్రణాళికలో చేపట్టి తలపెట్టిన గాజులదిన్నె ప్రాజెక్టులోకి దిగువకాల్వ నీటిని తోడ్చుటని అత్యవసర సమయాలలో అయకట్టు చివరిభాగంలో ఉపయోగించుకోవచ్చునని తెలియజేయబడింది.

నల్లకొండ భూములలో అరుదడి సేద్యం

తుంగభద్ర దిగువ కాల్వ క్రింద వర్షాకాలంలో మెట్ట పంటలు పండించడానికి కొంతభూమిని కేటాయించారు. తిరిగి హెచ్చుదనం తరువాత ఆ భూములు చవుడు పట్టాయి. వర్షాకాలంలో అరుదడి సేద్యానికి కేటాయించిన భాగాలను రద్దుచేసి యిందుకు బదులుగా ఎర్రగడ్డలో కేటాయించాలనీ కూడా మాచన చేయబడింది ఈ సమస్యపై నివేదిక పర్యవసానంగా ఈ భూములకు మురుగునీటి వసతులు కలుగజేయనందున చవుడు పెరుకపోయి భూములు దెబ్బతిన్నాయని ఇరిగేషన్ యింజనీరు వెల్లడించారు. కొన్ని తరగతుల నల్లకొండ జిల్లాలో వర్షాకాలం అరుదడి సేద్యం పనికిరాదని పర్యవసానం చేయవచ్చునని వెల్లడించారు. వర్షాకాలంలో అరుదడి సేద్యం చేయాలని వ్యవసాయ శాఖవారు తెలియజేశారు. ఏమయినా ఈ సమస్యపై లగినంత రిపర్చి ముందుగా జరిగి ఏ భూములలో ఏ కాలములో ఏ పంట వేయవచ్చునో ముందుగా నిర్ణయించకపోతే రాజోలిబండ వారాబందీ పాగర్ ప్రాజక్టు క్రింద కూడా ఇటువంటి సమస్యలే తలెత్తవచ్చు. అలాగే యిరిగేషన్ కొరకు నీటి వదుపాయాలను తగిలించే టప్పుడే మురుగునీటి సమస్యలను కూడా దృష్టిలో ఉంచకపోతే సంతోషించిన ఫలితాలు రావు

రాజోలిబండ మళ్లింపు పథకం

రాజోలిబండ మళ్లింపు పథకం పెడ్డవడ్డి ప్రదేశాలలో ఉండటం వల్ల పశ్చిమ ప్రాంతములో మెయిన్ కాల్వకు గండ్లు పడ్డప్పుడు నీటి సరఫరా పూడ్చడం నందున ఆంధ్ర ప్రాంతములో కూడా కాల్వ వెళ్ళడమంగా లేనందున తరుచు గండ్లు పడి వ్యవసాయం నెట్టుతింటోంది కాల్వలో యింతవరకూ రావలసిన నీరు రావడంలేదు. అందువల్ల ఆసించిన ఆయకట్టు అభివృద్ధి కాలేదు

ఈ కాల్వద్వారా 86 1/2 వేల యకరాలలో పరిపైరు 48 వేల యకరాలలో వెనివిలో అరుదడి సేద్యం చేయాలని తలపెట్టబడింది. అయితే 31,200 ఎకరాల మాగాణి సేద్యానికి 31 10 యకరాల అరుదడి సేద్యానికి పరిపక్వ నిటి వసతి కల్పించబడింది కాని వాస్తవంగా 16 000 యకరాల మాగాణి సేద్యం 8 240 యకరాలలో అరుదడి సేద్యం ఈ ఏడాది చేయటం జరిగిందని తెలిందినికోక ముఖ్యకారణం శివన డిస్ట్రిబ్యూటరీనుండి దిగువభాగంలో కాల్వలు తవ్వలేదని తెలిసింది.

ఈ కాల్వ మొదటి 26 మైళ్లు మైసూరు ప్రాంతములో ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించే మోటకాల్వలో 770 క్యూసెక్కులనీరు రావలసినదగా ప్రస్తుతం 600 క్యూసెక్కులకు లోపుగానే వస్తున్నది. ఈ కాల్వ చనిట భూములగుండా ప్రవహిస్తున్నందున ఈ ప్రదేశములోనే ఎక్కువగా గండ్లుపడుతున్నాయని అధికారులు చెప్పారు. ఇటువంటి ప్రదేశాలలో ఫీటు డెయిన్స్ పెట్టి దిగువ సేగండు పడకుండా నివారించవచ్చు దీనివల్ల యితర మరమత్తులకొరకు కృషి చేయబడుతుందని కూడా అధికారులు చెప్పారు. డిస్ట్రిబ్యూటరీల క్రింద పంటకాలువలనుకూడా తవ్వవచ్చు వీటిద్వారా సాధ్యమైనంత వరకు పూర్తి యోయా సాగయ్యేటట్టు చూడాలని ముఖ్య మంత్రిగారు ఉద్యోగులను కోరారు.

ఈ పనులలో అరుదడి సేద్యానికి ఎంత హెచ్చుగా నీరు యివ్వడానికి వీలయితే అంతగా యోరియాకు పట్టాయి యాలని కూడా పరమ్ అభిప్రాయ పడింది

ఆయకట్టులో చేర్చిన భూములలోని కాటి ఈతచెట్లు

అలంగాణా లో అమలుజరుగుతున్న చట్టాల ప్రకారం రైతుల పట్టాభూములలోని కాటి తుమచెట్లు కూడా తొలగించడానికి రైతులు అధికారులకు ముందుగా ప్రభుత్వం నుండి పర్మిషన్ పొందాలి కొట్టవలసిన ప్రదేశాలకు పర్మిషన్ యివ్వడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు కాని విద్యుత్ సరఫరా అయ్యేటట్టయితే భూములకు కూడా తప్పక తీసివేయాలి. ఈ విధంగా తీసివేయడం వల్ల కాటి ప్రజలు అయకట్టులో భూములకు కొట్టవలసిన పర్మిషన్ యివ్వడం లేదు. అయకట్టులో కాటి ఈతచెట్లు కొట్టి భూమిని పొగుచేయడం తప్పనిసరి అవసరాలు కలిగినందువల్ల ఎడ్లు అయకట్టులో కాలుపెట్టి దున్నడానికి అవకాశం కలిగినట్లయితే పండు కాలంలో మరి ప్రయత్నం ఈ విషయమై తీవ్రంగా ఉత్తర్వులు పంపిస్తుందని ఆశిద్దాం.

ప్రజావాణి

హోమియో డాక్టర్లు

అయ్యా!

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా దేశంలో పెద్దఎత్తున ఉన్నదూరాంతరాలలోనూ హోమియోపతి లోర్డులో శిక్షణ పొందుతున్న ఎ. బి. కాను పైద్యులు ప్రభుత్వము కోరిన మిలిటరీ లేక సివిల్ హాస్పిటల్స్‌లో పనిచేయ పంపిస్తులుగా మన్నామంటే ప్రభుత్వము, ప్రభుత్వము అవసరం వచ్చినప్పుడు మన పర్మిషను ఉపయోగించుకోవటమని తెలియజరచినది. కాని పై సర్వీసులో చేరగోరువారు అడిషనల్ రిజిస్ట్రారు సం. వెంటనే తెలిపిన అవసరమైనప్పుడు ప్రభుత్వమువారు తెలుపబడును

అంగోండ, కరీంనగర్ జిల్లా

వి. టి. కృష్ణయ్య

ప్రధాన కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ హోమియో వైద్య మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్

లెవీ గోరు చుట్టుపై రోకటి పోటు

అయ్యా!

నల్లగొండ జిల్లా అనావృష్టికి విపరీతముగా గురియైనది. అది యీ సంవత్సరము మొత్తము వర్షములేక పిరుతేక మరీ కరువును ఎదుర్కొంటున్నది. అందు మార్యాపేట తాలూకా మరీ అధ్వాన్న స్థితిలో నున్నది. అచ్చట కుంటలు బావులు చిన్నవి చానిమండి వారు పంటపాగు కొయించుకోగలరు. 10 ఎకరాల పొలం వుంటే 3 ఎకరాలు పాగునేయటకు ముప్పు తిప్పలు పడవలసి వస్తుంది ఇటువంటి పరిస్థితిలో ఒక రైతు తన సంపాదానికి కావలసిన డిండిబట్ట అచ్చుకాని జీతగాండ్లకు వెల జీతాలు యిచ్చి బ్రతికడం ఎలా ఇటువంటి కరువు పరిస్థితులలోనే మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము లెవీ పద్ధతి ప్రవేశపెట్టింది కూడు లేక పంటలో వర్షాలుగు గీజులలో రెండో ముడో నెలలు కడుపునిండా తిండామనుకునే రైతుకు లెవీ తీవ్రమైన దెబ్బ కాగలదు కాబట్టి ప్రభుత్వం తన లెవీ పేరణలు మానుకోవాలి లేకపోతే అచ్చట ఎటువంటి పరిణామాలు జరుగుతాయో ప్రభుత్వానికి తర్వాత తెలుస్తుంది.

గోరంట కృష్ణ

శిక్షణ పొందని ఉపాధ్యాయులు

అయ్యా!

మన రాష్ట్రములో శిక్షణ పొందని ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగములో ఉన్నారు సీనియారిటి ప్రకారము వారిని లేకపోతే ప్రొబేషనింగ్‌కు ఒక సంవత్సరకాలము ప్రభుత్వము పంపిస్తుంది ఈ అత్యవసర పరిస్థితిలో వర్షిమగల ఉపాధ్యాయులకు స్వల్పకాలిక లేక ప్రొబేషనింగ్ ఇచ్చిన ప్రభుత్వానికి లాభదాయకంగా ఉండుటయేగాక ఉపాధ్యాయులందరు త్వరగా శిక్షణులగుదురు. ఈ సామాన్యమని సూచనను ప్రభుత్వమువారు ఆలోచించాలని ప్రార్థిస్తున్నాను.

ఎస్. హుస్సేన్,

కొండపోండ

మచ్చేరలో విద్యుచ్ఛక్తి సరఫరా లోపాలు

అయ్యా

పిట్టపేట జాగీరులోని దుబ్బాక గ్రామములో జాతీయ రహదారి పక్కన విద్యుచ్ఛక్తి మోటారు పంపు పెట్టు 70 వరకు ఉన్నాయి. ఇంకా ఇవ్వకు పనియు కనిపించ మీటర్లు 61 వరకు ఉన్నాయి కనీసం రోజుకొక్క పిడి విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యేదిగా వడుతుంటాయి. ఇవి కూడా మరి రెండు మూడు నిముత్యాలవరకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంటాయి. కాని ఈ విద్యుచ్ఛక్తి సరఫరా అయి మోటారు పంపులు పనిచేయక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. ఇంకా ఇటువంటి పరిస్థితులల

వాణిజ్యభూమి

నగర స్టాక్ మార్కెట్‌లో సిల్క్ సిల్క్ కంపెనీ వాటాల ధర తగ్గుదల

హైదరాబాద్ నవంబర్ 10

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజీలో గత రెండు రోజుల వ్యాపారం మందకొడిగా సాగిన అనంతరం నేడు సిల్క్ సిల్క్ (అర్డినరీ) వాటాలలో వ్యాపారం జరిగి వాటిధర 85 పైసలు తగింది. మిగిలిన వాటాలలో పెక్కు కంపెనీల వాటాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి.

ముగింపు ధరలు (నవంబర్ 10)

అర్డినరీ వాటాల జాబితా.-

ఎక్స్ యిల్స్:-ఆజమ్‌జాహి 44-00 డి. బి. జ 72 50, ఎమ్ ఎస్ కె 1-37, సిర్ సిల్క్ 4-87 ఉస్మాన్ షాహి 44-00 పూర్యలక్ష్మి 10-00 ఎమ్మెగనూరి స్పిన్నింగ్ 100-00 సెన్ గన్ ఎక్స్ యిల్స్ 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 10-00

ఇంజనీరింగ్:- అలిన్ మెటల్స్ 10-25. ఆంధ్రా ఫౌండ్రి 10-00 హైదరాబాదు కన్సర్వేటరీస్ 20-00 హైదరాబాదు కన్సర్వేటరీస్ కొంత భాగం చెల్లించినది 7-50 మోపెడ్స్ ఇండియా 10-00

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్ 15-00. కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-50. బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12. హిందుస్తాన్ పోలిమర్స్ 100-00, హిందుస్తాన్ పోలిమర్స్ కొంత భాగం చెల్లించినది 50-00

మిశ్రమజాబితా- సింగరేణి కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ టొబాకో 82-57. తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-00. హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75 అస్బెస్టాస్ సిమెంట్ 36-00 వ్యాస్ సిమెంట్ 100-00 పోటరీస్ 12-00. ఇండియన్ డెటోనేటర్స్ 100-00. ఇండియన్ డెటోనేటర్స్ కొంత భాగం చెల్లించినది 50-00. ఆటో ఫీడ్ లిమిటెడ్ 46-60 నిజామ్ సుగర్ 58-40. స్పూర్ పేపర్ 11-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00 4 1/2 శాతం (1974 88-00. 4 1/4శాతం 1970 88-50 (1972) 89-00. 4 శాతం (1967 94-00 (1968) 94-00 (1969) 92-00. (1971) 86-00. 5 1/4 శాతం (1977) 98-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం (1975) 94-00 6 శాతం (1976) 98-00

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్ వాటాలజాబితా:-నిజామ్ సుగర్ 5 శాతం 18-75 నిజామ్ సుగర్ 4 శాతం 16-00 స్పూర్ పేపర్ 6 శాతం 82-75 సిర్ సిల్క్ 4 శాతం 126-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 87-00. వ్యాస్ సిమెంట్ 9.5 శాతం ఎమ్మెగనూరి స్పిన్నింగ్ 9.5 శాతం 100-00. సూర్యలక్ష్మి 9.5 శాతం 10-00 సెన్ గన్ ఎక్స్ యిల్స్ 9.5 శాతం 100-00 ఆంధ్రాఫౌండ్రి 9.5 శాతం 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 9.5 శాతం 10-00.

రైల్వేలు- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

బొంబాయి రేటు

బొంబాయి నవంబరు 10

రేపటితోఅంత (11వ తేది యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు.

అమ్మకపుధర 10-15

తిరిగి కొనుగోలుధర 10-00.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు నవంబరు 10

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో పాటింగ్స్ జాబితాలోని కాఫీ కంపెనీల వాటాలలోను మిశ్రమజాబితాలోని ఇండియా సిమెంట్స్ వాటాలలోను వ్యాపారం జరిగింది.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో కంపెనీల వాటాల ధరలు నిర్లక్ష్యం చేయబడ్డాయి

హాంటింగ్స్ జాబితాలో కాఫీ డెలెడ్ కాఫీ వాటాలలో క్రింద టి ముగింపు ధరల వద్దనే బేరాలు జరిగగా బ్రూక్ బాండ్ కాఫీ వాటాల ధర 6 పైసలు పెరిగింది

మిశ్రమ జాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాల ధర 8 పైసలు తగ్గింది

ముగింపు ధరలు (నవంబరు 10)

బ్రూక్ బాండ్ జాబితా-

దక్కన్ మిల్స్ 9-50 బూమ్ కెన్స్ 2207 కొచిన్ మలబార్ 5-85 కాఫీ బోర్డ్ కాఫీ 27-00 బ్రూక్ బాండ్ 5-11 పెరియార్ మిల్స్ 8-05 కాఫీ 120-00 సుందర్ 88-00 పాడ్ ఇండియా సిమెంట్ 101-00 మద్రాస్ రేయాన్స్ 14-00 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-15 ఆలోక్ టెక్స్టైల్స్ 6-00. బాల్మియా సిమెంట్స్ 11-69. ఇండియా సిమెంట్ 27-50

అమురం 27-60

వెస్టర్న్ కర్నాటక్ 188-00

వెస్టర్న్ సిమెంట్ 86-00.

వెస్టర్న్ కర్నాటక 85-00

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి నవంబరు 10

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారంలో పెక్కు కంపెనీల షేర్లు ధరలు నిలకడ లేకుండా హెచ్చు తగ్గులుగా సాగాయి తిరుగుబాటులో ప్రారంభమైన ధరలు చివరి తగ్గాయి

ముగింపు ధరలు (నవంబరు 10)

సిల్క్:- టాటా అర్డినరీ 141-00 ఇండియన్ బరన్ 24-05

